షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 9 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మహిళా సంక్షేమం కోసం
# ఉచిత బస్సు ప్రయాణం



- 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్
- 25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ
- రూ.21వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ
- ఎంఎస్పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాకు రూ.500 బోనస్
- రైతులకు 24/7 ఉచిత విద్యుత్
- ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు..

హైదరాబాద్

ఏడాది పాలనలో రుణమాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రజల సహకారంతోనే ఇదంతా సాధ్యమైందని ఆయన అన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకలు మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే. "తెలంగాణ ప్రజలందరి నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నేను నా ప్రజలతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నా. ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో మీ ప్రభుత్వం రికార్డు సృష్టించింది. మన రాష్ట్ర మహిళా సంక్షేమ పథకాలు, కులగణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలను పక్క రాష్ట్రాలు సైతం అనుకరిస్తున్నాయి. నేను మీ ప్రభుత్వం - మిగతా 3లో



## ధరణి పోర్టల్ రద్దు

- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం
- క్టోబర్ నెలకాఖరులోగా అమల్లోకి
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం
- పూర్తయిన ఇళ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తాం
- ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4వేల ఇళ్లు మంజూరు
- రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం

హైదరాబాద్

ధరణి పోర్టల్, లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తామన్నారు. అక్టోబర్ నెలకాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించామని, ప్రజల అభిప్రాయాలను కూడా - మిగతా 3లో



## అప్పుడు ఇరిగేషన్..
## ఇప్పుడు ఇరిటేషన్

- కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారింది
- స్కూళ్ల ముందు పోలీస్ పికెట్ల గురించి ఏనాడైనా విన్నామా
- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిర్బంధాలు కొనసాగుతున్నాయి
- 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరుతో బీఆర్ఎస్ ఛార్జిషీట్‌ను విడుదల
- మాకు ఆయన ఫ్రస్ట్రేషన్ అర్థమవుతోంది..

## తెలంగాణ తల్లి విగ్రహం
# మార్పు మూర్ఖత్వం

- కాంగ్రెస్‌పై మండిపడ్డ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలి
- అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వమని.. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అంటూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా 3లో



## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును
## స్వాగతించాలి

- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే
- ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారింది
- మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలి
- గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశాం
- ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం

## రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం

**విలేఖరుల కృషిని అవమాన పరుస్తున్న తీరు**

**మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది?**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 08** డిసెంబర్ రాగానే ప్రతి విలేఖరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమాన పరుస్తున్నారు.

**తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:**

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టులను 'రేపు రా, మాపు రా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

నిర్లక్ష్యపు ధోరణి:

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేఖరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

**యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:**

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మ గౌరవాన్ని ఫణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

**నాయకులు తీరును మార్చుకోవాలి:**

రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించక పోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత. మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.



## ఆ చార్జిషీట్‌ను
## రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నాం

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విమర్శిస్తూ చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు
- ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విమర్శిస్తున్నారన్న పొన్నం
- చార్జిషీట్ లో ప్రజా అంశాలుంటే పరిశీలిస్తామని వెల్లడి



## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

- డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుంది
- సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు
- ఇండియా-బంగ్లాదేశ్, ఇండియా-పాకిస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సీబీబీఎంఎస్ పురోగతిలో ఉంది
- వీవీపీను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తాం

# మాది చేతల ప్రభుత్వం - మంత్రి పొంగులేటి





**225 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం**

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, డిసెంబర్ 08:** మా ప్రభుత్వం చేతల ప్రభుత్వమని రాష్ట్ర రెవిన్యూ , గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం రోజు డోర్నకల్ నియోజక వర్గం లో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంధ్రు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకు స్థాపనల కార్యక్రమాల్లో పాల్గొని అన్నారు. అమృత్ పథకంలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ లో రాబోయే 40 సంవత్సరాల వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు 25 కోట్ల రూపాయలతో మరిపెడ మున్సిపాలిటీ లో నిర్మిస్తున్న భారీ నీటి ట్యాంక్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, కురవి మండలం కందికొండ గ్రామం రెవెన్యూ పరిధిలో సుమారు 200 కోట్ల రూపాయలతో నిర్మితం కాబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు శిలాఫలకం ఆవిష్కరించి శ్రీకారం చుట్టారు, మరిపెడ పట్టణ కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించారు ,ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో బాగంగా నమూనా ఇందిరమ్మ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, అబ్బాయిపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ల మేరకు మా ప్రభుత్వం పని చేస్తుందని గత పాలకుల హయాంలో వెనుక బడిన ఈ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే
భాధ్యత మాది అని అన్నారు.

అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన కొన్ని హామీలను నెరవేర్చలేక పోయింది అందుకు గల కారణం మీ అందరికీ తెలిసిందే,గత ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రన్ని ఆర్థికంగా దివాలా తీసింది. మా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గత పాలకులు చేసిన అప్పులలో నెలకు 6,500 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది, ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన నాటి నుండి ఇప్పటికే చాలా హామీలు నెరవేర్చాం,రాబోయే రోజుల్లో ఇచ్చిన అన్ని హామీలు తప్పక నెరవేరుస్తాం. మా పట్ల మీ ప్రేమా,అభిమానం ఎప్పటికి ఇలాగే ఉండాలన్నారు. గిరిజన నియోజకవర్గాలకు అధికంగా ఇందిరమ్మ గృహాలు కేటాయించడం జరుగుతుందని అందులో భాగంగానే



డోర్నకల్ నియోజకవర్గంలో మిగతా నియోజకవర్గాల కంటే ఎక్కువగా అధికంగా ఇందిరమ్మ గృహాలు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,కాంగ్రెస్ పార్టీ యూత్ ఐకాన్ నూకల అభినవ్ రెడ్డి,జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ప్రభుత్వ అధికారులు జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న పడిశాల మాజీ సర్పంచ్

# యేసు రత్నం సస్పెండ్ ను ఉపసంహరించుకోవాలి

**సస్పెండ్ ను ఉప సంహరించు కొని తక్షణమే కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలి**

**చిన్న పడిశాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చిన్న పడిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యేసు రత్నం సస్పెండ్ ను ఉప సంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం చిన్న పడిశాల గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ యేసు రత్నం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు సీనియర్ నాయకులని ఏ కారణం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి బలమైన కారణం ఏంటో తెలుపాలని కోరారు లేనియెడల తమ తప్పు తెలుసుకొని తక్షణమే కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు.

30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే మందుల



సామేలు ఆలోచించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని లేని యెడల 40 కుటుంబాల నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో స్వంతంగా పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పడిశాల మాజీ ఉపసర్పంచ్ తీగల సికందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పూల పల్లి యాదవ రెడ్డి,ముసుకు బిక్షం రెడ్డి, మొర్రి లింగయ్య, సూడుది చిన్న గట్టయ్య, సూడిది పెద్ద గట్టయ్య, అల్లే సుధాకర్, సుక్క యాదగిరి, సుక్క ఇస్తారి, మూసుకు మల్లారెడ్డి, సూడిది లింగయ్య, మారోజు బ్రహ్మచారి, కాటి చంద్రయ్య, అల్లే భిక్షమయ్య, అల్లే నారాయణ,తీగల మల్లారెడ్డి, శాఖ పురం యాదగిరి. లింగయ్య,పాపయ్య, నరసయ్య, సోమిరెడ్డి, కిష్టయ్య, అనిల్ బుక్షమయ్య యాదగిరి రాం నర్సయ్య రామచంద్రయ్య సుందరయ్య ఇస్తారి కిష్టయ్య మహేష్ హరీష్ అవిలయ్య రాజారాం ఉపేందర్ రెడ్డి చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం - పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 08:** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని వారి కుటుంబాలు అనాధలుగా మిగులు తున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపుతే పట్టు బడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను ,ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయని పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యపు డ్రైవింగ్ చెయ్యవద్దని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి అని,మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు గంజాయి రవాణ, తాగే వారి పేరు తమకు చెప్పినట్లయితే, మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని, ఈ నెంబర్ 87126 70624 కు సమాచారం అందించాలన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## సింగాపూర్ గ్రామం లో

# వైభవంగా మల్లన్న పట్నాలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి డిసెంబర్ 08:** డప్పు చప్పుళ్లతో, ఒగ్గు కథలతో ఒగ్గు కళాకారుల పూజలతో సింగాపూర్ గ్రామం లో ఈ సంవత్సరం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక దేవి ల లగ్గబలం ముహూర్తం అత్యంత విశిష్టతను కలిగి ఉండటంతో భక్తులు మల్లన్న పట్నాలను జోరుగా నిర్వహిస్తున్నారు. గొల్ల కురుమలకు ఆరాధ్య కుల దైవమైన మల్లన్న స్వామికి గొల్ల కురుమలు నిత్యం పట్నాలు వేసి మొక్కులు చెల్లిస్తారు. కానీ రాను రాను కులాలకు అతీతంగా సింగాపూర్ గ్రామ గొల్ల కురుమలు పెద్ద సంఖ్యలో మల్లన్న స్వామికి ఇష్టమైన పెద్దపట్నం, మైల పట్నం వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. అయితే ఒగ్గు పూజారులే మల్లన్న స్వామికి పట్నాలు వేయడమనేది పురాతనం నుండి ఆనవాయితీగా వస్తోంది. కాగా గ్రామాల్లో వివిధ కులాలకు చెందిన భక్తులు అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు జరిపిస్తుండటంతో గ్రామాల్లో పండుగ సందడి వాతావరణం నెలకొంది. ఒగ్గు పూజారి కొమురయ్య నేతృత్వంలో ఘనంగా పట్నాలు చెల్లించారు.

## యాసంగిలో రైతులందరు సన్న వడ్లు సాగు చేయాలి - కూన గోవర్దన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబరు 08:** రైతులు సన్నవడ్లు పండించి 500 రూపాయల బోనస్ పొందాలని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రైతులను కోరారు. రైతులు ఎలాంటి సందేహం లేకుండా సన్నవడ్లు సాగు చేయాలని సన్న వడ్లు కు 500 రూపాయల బోనస్ నిరంతరం కొనసాగే ప్రక్రియ అని డిమాండ్ ఉన్న సన్న వడ్లను సాగుచేసి లాభసాటి దిగుబడులు పొందాలని రైతులను కోరారు ఇట్టి కార్యక్రమం లో మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నా రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి, మాజీ మెట్ పల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఖుతుబుద్దీన్ ఎండి జాఫర్ కాటి పెల్లి మహేష్, గోల్కొండ ప్రవీణ్,అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్నదానం

**మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా**





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబరు 08:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి అందరికి ఆదర్శంగా నిలించిన మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా మెట్ పల్లి పట్టణంలోని టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములకు, భక్తులకు కులమతాలకు అతీతంగా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఖుతుబొద్దీన్ పాషా దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నానని, ఆ కోరిక నేడు నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారనని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, కల్లెడ గంగాధర్ సాగర్ అమ్ముల పవన్ భరత్ మహబూబ్ అన్వర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## అజీం పేటలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 08:** అడ్డ గూడూరు మండలం అజింపేట గ్రామంలో బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి మేడబోయిన యాదగిరి అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు సమక్షంలో ఆజింపేటలో 37 వ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. బూత్ కమిటీ అధ్యక్షులు గా నిమ్మల ఈశ్వరయ్య, కార్యదర్శిగా కన్నె బోయిన లింగస్వామి, బిఎల్ఏ లింగాల మల్లేష్,లాభార్ది ప్రముఖ్ కన్నె బోయిన రఘు, సోషల్ మీడియా ప్రముఖ్ కన్నె బోయిన నరేష్ ఎన్నికయ్యారు మండల ప్రధాన కార్యదర్శి లింగాల నర్సింహా, మండల సభ్యత్వ ప్రముఖ్ దేశ బోయిన నాగరాజు పోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనగా ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ జిల్లా మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు

## మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా చిత్తలూరు సోమయ్య గౌడ్

**శాలువాతో సన్మానించిన కొటమర్తి మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కోటమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరు సోమయ్య గౌడ్ మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా కోటమర్తి మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గా ఎన్నికైన చిత్తలూరు సోమయ్య గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు సహాయ సహకారాలు రైతులకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి కాంగ్రెస్ నాయకులు గూడ శ్రీనివాస్ శీల లింగయ్య శీల లక్ష్మయ్య,ఎల్ల కొమరయ్య ఆకుల యాదయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట చపాట మిర్చి కి జియోగ్రాఫికల్ ఇండెక్స్ టాగ్ గుర్తింపు

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది వెల్లడి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబర్ 08:** వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చి కి జియోగ్రాఫికల్ ఇండెక్స్ టాగ్ గుర్తింపు లభించడం గర్వించదగ్గ విషయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జియో టాగ్ గుర్తింపు కోసం 2019 లో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో నర్సంపేట రూరల్, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాట మిర్చీ ని రైతులు పండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జిఐ టాగ్ సాధించిన 18 వ ఉత్పత్తి గా నర్సంపేట మిర్చి నిలిచిందన్నారు. నియోజకవర్గంలో 32 వేల మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేశామన్నారు. చపాట మిరప కు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా( ఐపీఓ) ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా ఆమోదించడం సంతోషకరమన్నారు. నర్సంపేట ప్రాంత చపాట రైతుకి, గుర్తింపు రావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని పెద్ది డిమాండ్ చేశారు.

## విద్యానగర్ టిఆర్టీ కాలనీలో నూతన దుర్గామాత దేవాలయానికి శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్




**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 08:** అంబర్ పేట నియోజకవర్గం లోని నల్లకుంట డివిజన్ విద్యానగర్ టిఆర్టి కాలనీలో దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నూతన శ్రీ దుర్గా మాత దేవాలయానికి భూమి పూజకు శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట కార్పోరేటర్ పద్మ వెంకటరెడ్డి, నల్లకుంట కార్పోరేటర్ అమ్రిత, దుర్గామాత దేవాలయ కమిటీ అధ్యక్షులు నల్ల నరేష్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలి

- ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు, ప్రత్యేక హెల్త్ కార్డులు ఇవ్వాలి
- రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా ఉద్యమకారులను పట్టించుకోని ప్రభుత్వాలు


అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 08:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 303వ ఆదివారం జ్ఞాన మాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో వందలాది మంది యువకులు, ఉద్యోగులు తమ ప్రాణాలను కోల్పోయారని, వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను ప్రాణంగా పెట్టి కృషి చేశారని, డిసెంబర్ 9వ తేదీకి తెలంగాణ రాష్ట్రం సాధించి పదేండ్లు పూర్తయిన ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కలేదని, గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు పార్టీలో ప్రాధాన్యత కలిగిన పోస్టులను ఇవ్వాలని,అలాగే ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఉద్యమకారులకు ప్రత్యేకంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని నత్తి మైసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ,రాపోలు బాలరాజు రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య గుడిమి యేసు రాజు, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 08:** చేనేత జౌళి యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ వైఎస్ ఎన్ గార్డెన్స్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్న కు చేయూత నేతన్న బీమా పథకాల గురించి వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో 1870నేత కార్మికులకు 16.19 కోట్లను నేతన్న బీమా పథకం కింద 1.20 కోట్లను సంవత్సర కాలంలో అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు సంబంధిత శాఖ సిబ్బంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా

# అయ్యప్ప స్వామి పల్లివేట మహోత్సవం







**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 08:** శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని క్షేత్ర బలి ఉత్సవ బలి పల్లి వేట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దాతగా వ్యవహరించారు. పలివేట మహోత్సవంలో గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సర్వ సైన్య అధ్యక్షుడిగా ఉండగా ఆలయ అర్చకులు శ్రీమాన్ శ్రీ బ్రహ్మశ్రీ సి వెంకటేశ్ శర్మ పూజ నిర్వహణలో నర్సంపేట నగర పురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్ కోరిక మేరకు అయ్యప్ప స్వామిని పంచలోహ విగ్రహాన్ని మా పరివార ప్రాంతంలో వేటకు తీసుకు వెళ్తామని ఆలయ చైర్మన్ ను రాతపూర్వకంగా కోరుకో గా వారి కోరిక మేరకు సర్వ సైన్య అధ్యక్షుడు పల్లి అయ్యప్ప ఆలయం నుండి బయలు దేరిన శోభాయాత్ర నగరం నడిబొడ్డున అనేక కళా నృత్యాలతో టపాసులు డప్పు సన్నాయి మేళాలు కేరళ బృందం వాయిద్యాలు మహిళలు కోలాటాలు మాల దారులు స్వాములు వేషాలు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర తో భక్తులు ఆనందాన్ని పరవశింపజేసాయి. నగర పురపాలక పరివరానికి తీసుకురాగా పుంగవనం యందు నగర పురపాలక సంఘం నూతన వస్త్రాలు పల్లిపేట దాతకు సమర్పించగా మంగళ హారతులతో స్వామి వారిని ఆహ్వానిస్తూ అడవి ప్రాంతంగా మార్చిన చెట్ల మధ్యలో పులి వేట రాక్షస వేట మహిషిని వధించి రాక్షసులను సంహరించి క్రూర మృగాలను సైతం అడ్డుకోగా తన ధర్మశాస్త్ర అయ్యప్ప రూపంలో పల్లివేట సాగింది. భక్తులకు మాలదారల స్వాములకు అన్నదానం మహా ప్రసాద వితరణ చేశారు . శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లివేట మహోత్సవ కార్యక్రమానికి అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, హన్మకొండ జిల్లా 40 వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ యువ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్ రేసు శ్రీనివాస్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు జిల్లా కార్యదర్శి గుడి పూడి రాధ కృష్ణా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ నర్సంపేట నియోజకవర్గ ప్రభారి కృష్ణా వేణి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ఇందు భారతి వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకులు సరిత కళ్యాణి సంధ్య రాణి పట్టణ కౌన్సిలర్ బోడా గొల్య బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మహేందర్ రెడ్డి రాజు రాజేందర్ రంజిత్ అశోక్ ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు యువ మోర్చా జిల్లా నియోజకవర్గ నాయకులు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ గుప్తా చకిలం కృష్ణమూర్తి పిన్నా రామనాథం శింగిరికొండ వేణుగోపాల్ భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య ఇరుకుల్ల వీరలింగం మిడిదొడ్డి బాబురావు దొడ్డ వేణు మల్యాల రాజు ఆకుల ప్రభాకర్ భరత్ కపిల్ స్వామి గౌడ్ బీరం రవీందర్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను శ్రీరాముల కార్తీక్ శ్రీరాం కిరణ్ బండారు పల్లి చెంచారావు ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు ఆలయ అర్చకులు గుమస్తా దేశి రాము శ్రీధర్ మద్రి రాజు నగర పురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్ సానిటరీ ఇన్ స్పెక్టర్ నాగరాజు అసిస్టెంట్ ఇంజనీర్ కందుల రాజేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు విజన్ లేదు

# అభివృద్ధి పనుల పైన అవగాహన లేదు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు నల్లబెల్లి ప్రతినిధి డిసెంబరు 08:** అధికారపార్టీకి చెందిన నర్సంపేట ఎమ్మెల్యేకు విజన్ లేదు అభివృద్ధి పనుల పైన అవగాహన లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ స్థలాన్ని ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సర కాలంలో ఏమి సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారన్నారు.

నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి లో "హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్" (ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం) మంజూరు చేసి సంవత్సరం పూర్తి అయ్యిందన్నారు.

నేటికి అభివృద్ధికి ఒక్క అడుగుకు ముందుకు పడలేదని విమర్శించారు. హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్" ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. ఎమ్మెల్యే గా నేను కృషి చేసిన ఫలితంగా జీవో.నెం.31 విడుదల చేస్తూ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని 58 సర్వేలో సెంటర్ ఏర్పాటును సిద్ధం చేసిన...ఎందుకు నిర్లక్ష్య చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదేండ్ల కృషి ఫలితమే నేడు నర్సంపేటలో "ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం" ఇచ్చిందన్నారు. మిర్చీ తో పాటు పసుపు కాయగూరలు మామిడి జామ నిమ్మ అరటి సపోటా అంగూర్ ద్రాక్ష వంటి పండ్ల తోటలు ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోధన సీడ్ తయారికి ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికుతుందని తెలిపారు.

రాష్ట్రంలో పండే అన్ని పంటలు ఇక్కడ పరిశోధన చేసే వీలుంటుందని పేర్కొన్నారు. గజ్వెల్ నియోజకవర్గం ములుగు లోని కొండా లక్ష్మన్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటి కి అనుసంధానంగా నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ను ఏర్పాటుకు ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా నర్సంపేటలో పట్టుదలతో ఈ పరిశోధనా కేంద్రాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ఇక్కడ ఉండటం వల్ల హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు అవకాశం ఉండబోతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పైన గెలిచిన ఎమ్మెల్యేకు విజన్ లేదు పనుల పైన అవగాహన లేదని విమర్శించారు. అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఏం ముఖం పెట్టుకుని ఉత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. ఇంతకంటే ప్రాధాన్యత పని నర్సంపేట నియోజకవర్గం లో కానీ వరంగల్ జిల్లాలో కానీ ఇంత కంటే ప్రాధాన్యత పని ఇంకేం ఉన్నది ఒక్క నాడు అయిన గెలిచిన ఎమ్మెల్యే కానీ ఎంపీ గాని ఈ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించే మంత్రి గాని ఒక్క నాడు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ఒక మాట కూడా ఇక్కడ చర్చలో మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో గత రెండు నెలల కిందట వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఒక బహిరంగ లేఖ రాయడం జరిగింది. లేఖను కూడా మెయిల్ ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు.

కొత్తగా విసి వచ్చారు ఈ మధ్య ల హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్ ల్యాండ్ ఉంది రైతులు ఇచ్చారు. మీకు ఓనర్ షిప్ వచ్చింది ఇవాళ మీరు ధోరణిలో కానీ వెబ్ సైట్లో గాని ఇప్పుడు ఈ సర్వే నెంబర్ 58 కన్నారావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో నల్లబెల్లి మండలం లో 54 ఎకరాల స్థలాన్ని కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ వాళ్ళు ఒనరు షిప్ తీసుకున్నారన్నారు ఇదేమైనా కష్టం అనిపిస్తుందా దీనిలో ఏమైనా తప్పులు ఉన్నాయా ప్రజల డిమాండ్ లేదా ఒకసారి ప్రజలందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇవాళ దీనికి సంబంధించి బిటి రోడ్డు కూడా మందు మంజూరు చేయడం జరిగింది ఆ బిటి రోడ్డు కూడా కొత్తగా ప్రజల చేతుల నుండి గెలిచిన కాంగ్రెస్ వాళ్లు రోడ్లను కూడా రద్దు చేశారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## హుజురాబాద్ విశ్వ ప్రగతి విద్యాలయం తిరిగి తెరిపించేందుకు తల్లితండ్రుల ఆందోళన



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 08:** హుజురాబాద్ గాంధీ నగర్ లో గల విశ్వ ప్రగతి విద్యాలయం పాఠశాలలో మా యొక్క పిల్లలను చదివించడం జరుగుతుంది. కొన్ని కారణాల దృష్ట్యా ఆ యొక్క పాఠశాలను మూసివేస్తున్నట్టు ఎంఈఓ తెలిపారు అని పాఠశాల యాజమాన్యం ఈ విషయాన్ని తెలియజేశారు. ఇలా పాఠశాలను అర్ధాంతరంగా తీసి వేయడం వలన అకాడమిక్ ఇయర్ చివరి రోజులు కావడంతో మా యొక్క పిల్లల్ని వేరొక పాఠశాలలో చేర్పించి నా అక్కడున్న సిలబస్ మరియు వాతావరణ పరిస్థితులకు వారు త్వరగా అలవాటు పడటం జరగక, కొత్త ఉపాధ్యాయులు మరియు పిల్లలతో ఇమడలేక ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం ఉన్నదని కావున మాపై కాస్త దయవుంచి ఈ మిగిలిన అకాడమిక్ ఇయర్ ముగిసే వరకు పాఠశాలను కొనసాగించాలని అధికారులకను కోరారు. ఈ పాఠశాలలో సుమారుగా 200 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు. అర్ధాంతరంగా పాఠశాలను మూసివేయడం వలన పిల్లల మానసిక స్థైర్యం క్షీణించి మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొని విద్యలో వెనుకబడి పోయే ప్రమాదం ఉందని ఈ యొక్క అకాడమిక్ ఇయర్ కు అనుమతిని ఇచ్చి మా పిల్లల జీవితాలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సింది గా తల్లిదండ్రులుగా మా ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు.

# రైతుల 'ఛలో ఢిల్లీ' ఉద్రిక్తం..
# లాఠీ చార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగం

**ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన..**
**మళ్లీ అడ్డుకుంటున్న పోలీసులు**

రైతుల 'ఢిల్లీ చలో ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్ నుంచి ర్యాలీగా ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. లాఠీ చార్జ్ చేశారు. అయితే తమ ఢిల్లీ ఛలో యాత్రకు ముందే పోలీసుల అనుమతి తీసుకున్నామని, ముందుగా అనుమతి ఇచ్చి, ఇప్పుడు అడ్డుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఢిల్లీ ఛలో ర్యాలీలో భాగంగా ఢిల్లీలోకి 101 మంది రైతులం వస్తామని అనుమతి తీసుకున్నారని, ఆ 101 మంది జాబితా ప్రకారం అనుమతి ఉన్న రైతులనే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెబుతున్నారు. అందరూ గుంపుగా వస్తే అనుమతించేది లేదని తెగేసి చెప్పారు.

**డిమాండ్లు ఇవే**

హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖిమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

**కేంద్రం స్పందించదా..**



పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, %చీఎ% 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.

**ఇనుప బారిగేట్ల ఏర్పాటు**

దీంతోపాటు అంబాల జిల్లాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 విధించారు. 101 మంది రైతుల బృందం ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఢిల్లీ వైపు పాదయాత్రను ప్రారంభించింది. శంభు సరిహద్దు వద్ద రైతులను అడ్డుకునేందుకు కాంక్రీట్ దిమ్మలు, ఇనుప బారిగేట్లను ఇప్పటికే ఏర్పాటు చేయించారు. ఢిల్లీ వైపు నిరసనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం మొదలై, క్రమంగా టియర్ గ్యాస్ ప్రయోగించే స్థాయికి చేరుకుంది. ఈ పరిస్థితి క్రమంగా పెరుగుతోంది.

# సీఎంను కలిసిన విపక్ష నేతలు..
# ఆ పదవి తమకు కేటాయించాలని విజ్ఞప్తి

**ముంబై:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ను విపక్ష 'మహా వికాస్ అఘాడి' నేతలు ఆదివారంనాడు కలిసారు. విపక్ష కూటమిలోని పార్టీల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పోస్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు విపక్షం సహకరిస్తుందని, ప్రొటోకాల్ ప్రకారం తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని సీఎంను వారు కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన ఎంవీఏ ప్రతినిధి బృందానికి శివసేన (యూబీటీ) నేత భాస్కర్ జాదవ్ నాయకత్వం వహించారు. మరోవైపు, శనివారంనాడు ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీ మూడు రోజుల ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సహా 171 మంది ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఈవీఏంల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ప్రమాణస్వీకారాన్ని 'మహా వికాస్ అఘాడి' నేతలు బహిష్కరించారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు ప్రజాతీర్పే అయితే ప్రజలు సంబరాలు చేసుకునే వారని, ప్రజలు ఎక్కడా అలాంటి సంబరాలు చేసుకోవడం లేదని విపక్ష నిర్ణయంపై శివసేన యూబీటీ నేత ఆదిత్య థాకరే వివరణ ఇచ్చారు. కాగా, ప్రమాణస్వీకారాన్ని ఎంవీఏ బహిష్కరించడాన్ని ఎన్‌సీపీ



నేత ఛగన్ భుజ్‌బల్ విమర్శించారు. సభలో ప్రమాణస్వీకారం చేసినప్పుడే సభా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొనగలుగుతారని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక డిసెంబర్ 9న జరుగనుంది.

## బీజేపీ తీరు దేశాన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉంది : శశిథరూర్



అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియజేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు. బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు. భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ ఆరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.

# ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఆనందంగా లేరు

**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఆనందంగా లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన ఎన్‌సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ షోలాపూర్ జిల్లా మర్కద్వాడి గ్రామంలో ఆదివారం పర్యటించారు. అక్కడ జరిగిన ఈవీఎం వ్యతిరేక నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మల్షిరాస్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓ చిన్న గ్రామం మర్కద్వాడి. ఇటీవల వెలువడిన ఫలితాలపై ఆ గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తం చేశారు. బ్యాలెట్ ద్వారా మాక్ రీ-పోల్‌కు ప్లాన్ చేయడంతో పోలీసులు వారిని అడ్డుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శరద్ పవార్ ఆ గ్రామంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. "ఇక్కడకు వచ్చేముందు నాకు ఒక సమాచారం తెలిసింది. ఎన్నికల ఫలితాలను విశ్వసించకపోవడంతో బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహించాలని ఇక్కడి ప్రజలు కోరుకోవడంపై పలువురిపై కేసులు పెట్టినట్టు తెలిసింది. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది. మీ ఫిర్యాదులు ఏమిటో నాకు ఇవ్వండి. దానిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం. ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఒక తీర్మానం తీసుకువస్తాం" అని మర్కద్వాడి గ్రామస్థులను ఉద్దేశించి పవార్ తెలిపారు. అమెరికా, ఇగ్లాండ్, పలు యూరోపియన్ దేశాల్లో ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్నప్పుడు, యావత్ ప్రపంచం బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుపుతున్నప్పుడు మనం ఎందుకు ఆ విధంగా చేయకూడదని పవార్ ప్రశ్నించారు.



**మండిపడిన బీజేపీ**

కాగా, పవార్ అబద్ధాలు ప్రచారం చేస్తూ మహారాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారంటూ బీజేపీ మండిపడింది. మర్కద్వాడిలో జరిగిన కార్యక్రమంపై రాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే మాట్లాడుతూ, ఓటమిని శరద్ పవార్ అంగీకరించాలని, ఈ ఎన్నికల్లో ఆయనకు గట్టి దెబ్బతగిలిందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే తరహా అబద్ధాలు చెప్పినప్పటికీ ప్రజలు తిప్పికొట్టారని, ఇప్పుడు ఆయన మర్కద్వాడి వెళ్లారని అన్నారు. ఆయన వయస్సుకు అబద్ధాలు ఆడటం తగదని హితవు పలికారు. "పవార్‌ను మహారాష్ట్ర గౌరవిస్తుంది. మర్కద్వాడిలో చాలా ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో పలు ఎన్నికలు ఈవీఎంలపై జరిగాయి. కానీ వాళ్లెప్పుడూ ఈవీఎంలను వ్యతిరేకించ లేదు. 31 మంది ఎంపీలు ఎన్నికైనప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఉనికి కాపాడేందుకు పవార్ ప్రయాస పడుతున్నారు. ఆ ఎన్నికల్లోనూ మహా వికాస్ అఘాడి ఓడిపోతుందని ఆయనకు తెలుసు. వాళ్లకు డిపాజిట్లు కూడా రావు" అని బవాంకులే వ్యాఖ్యానించారు.

## జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కూన గోవర్ధన్



**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబరు 08:** ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎలక్షన్ లలో విజయం సాధించిన కోరుట్ల నియోజకవర్గం నాయకులతో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసిన టీ పీసీసీ డెలిగేట్ సుజిత్ రావు జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులను మరియు నూతనంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన కూన గోవర్ధన్ లను సన్మానించిన జీవన్ రెడ్డి ,అనంతరం నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ ని,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ని, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు స్వామి ని సన్మానించిన సుజిత్ రావు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ మెట్ పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా మహమూద్ అమ్ముల పవన్ భరత్ కూన రాకేష్ బెండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి

మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు. గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార?ండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

**జోథ్‌పూర్:** మానవరహిత వైమానిక విమానాల వల్ల పెరుగుతున్న ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టి, సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో ఆదివారంనాడు జరిగిన బీఎస్ఎఫ్ 60వ ఫౌండేషన్ పెరేడ్‌లో హోం మంత్రి పాల్గొన్నారు. డ్రోన్ల వల్ల తలెత్తుతున్న ముప్పు, ముఖ్యంగా భారత-పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి డ్రోన్ల అనుమానాస్పద కదిలకలను ప్రధానంగా ఆయన ప్రస్తావిస్తూ, డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు. లేజర్‌తో కూడిన యాంట్రీ డ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమికంగా మంచి ఫలితాలను ఇచ్చినట్టు అమిత్‌షా తెలిపారు. ఈ మెకానిజం ద్వారా పంజాబ్ సరిహద్దుల్లో ప్రత్యర్థి డ్రోన్ల కదలికలను గుర్తించి, కూల్చివేసిన కేసులు 3 శాతం నుంచి 55 శాతానికి పెరిగాయని చెప్పారు. 2023లో సుమారు 110 డ్రోన్లను మధ్యలోనే అడ్డుకోగా, ఈ ఏడాదిలోనే 260కి పైగా డ్రోన్లను అడ్డుకున్నామని, వీటిల్లో అత్యధికంగా డ్రోన్లు అక్రమంగా ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు ఉద్దేశించినవేనని తెలిపారు. ప్రత్యర్థి డ్రోన్ల ముప్పు రానున్న రోజుల్లో పెరిగే అవకాశాలున్న దృష్ట్యా డీఆర్‌డీఓ, రక్షణ, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్టు అమిత్‌షా తెలిపారు. త్వరలో సమగ్ర 'యాంటీ డ్రోన్ యూనిట్'ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇండియా-బంగ్లాదేశ్, ఇండియా-పాకస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సమగ్ర సమీకృత నిర్వహణ వ్యవస్థ (సీబీబీఎంఎస్) పురోగతిలో ఉందన్నారు. ఉత్తరాది సరిహద్దు గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం' (వీవీపీ)ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తామని తెలిపారు. కొత్తగా శిక్షణ తీసుకున్న 13,226 మందిని బీఎస్ఎఫ్‌లోకి తీసుకున్నామని, అదనంగా మరో 4000 మందిని రిక్రూట్ చేసేందుకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

## మహారాష్ట్ర స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్..

మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూల్ ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో రేపు స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. రేపు మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. కాగా ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా.. షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

## తండ్రితో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి చెక్ అందించిన యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ వంటి యూత్ ఫుల్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటుడు సిద్ధు జొన్నలగడ్డ. కొన్ని నెలల కిందట తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన వరదల పట్ల స్పందించిన సిద్ధు... విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఇవాళ తన తండ్రి సాయికృష్ణ జొన్నలగడ్డతో కలిసి తెలంగాణ సీఎం కార్యాలయానికి వచ్చాడు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి తాము ప్రకటించిన రూ.15 లక్షల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందించాడు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి యువ నటుడు సిద్ధు జొన్నలగడ్డను అభినందించారు. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. సిద్ధు జొన్నలగడ్డతో పాటు సీఎంను కలిసిన వారిలో డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి, మహేంద్ర, నిర్మాత కాశి కొండ కూడా ఉన్నారు. ఈ భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. సిద్ధు జొన్నలగడ్డను, ఆయన తండ్రి సాయికృష్ణ జొన్నలగడ్డను శాలువా కప్పి సత్కరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com